## పద్మ విభూషణుడికి అభినందనల వెల్లువ


చిరంజీవిని అభినందిస్తున్న ఆదిశేషగిరిరావు తదితరులు

బంజారాహిల్స్: సినీ పరిశ్రమలో మెగాస్టార్‌గా ఎదిగి కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకుని సేవా కార్యక్రమాలతో ప్రజల అభిమానాన్ని చూరగొన్న చిరంజీవికి పద్మవిభూషణ్ ప్రకటించడం పట్ల ఫిలింనగర్‌లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. శుక్రవారం ఎస్ఎస్‌సీసీ అధ్యక్షుడు ఆదిశేషగిరిరావు, సెక్రటరీ ముళ్లపూడి మోహన్, ఫిలింనగర్ సొసైటీ కార్యదర్శి కాజా సూర్యనారాయణ తదితరులు జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. చిరంజీవి నివాసానికి పెద్ద సంఖ్యలో సినీప్రముఖులు, అభిమానులు తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## రీజనరేటివ్ చికిత్సలతో మంచి ఫలితాలు


సమావేశంలో పాల్గొన్న రీజెన్ ఆర్థోస్పోర్ట్ ఆస్పత్రి వైద్యులు

బంజారాహిల్స్: ఆర్థోపెడిక్ సమస్యలు తలెత్తినప్పుడు తొలినాళ్లలో నొప్పి నివారణ మందులు, స్టెరాయిడ్లు లాంటివి వాడటం కాకుండా పునరుజ్జీవం గానీ, పునరుద్ధరణ ద్వారా ఆయా అవయవాలకు ఉండే పాతశక్తిని మళ్లీ తీసుకురావచ్చని రీజెన్ ఆర్థోస్పోర్ట్ ఆస్పత్రి అధినేత డాక్టర్ వెంకటేష్ మొవ్వా అన్నారు. హైదరాబాద్ ఆస్పత్రిలో 2015 నుంచి ఇప్పటివరకు 10 వేలకు పైగా ఇలాంటి ప్రొసీజర్లు చేసినట్లు ఆయన వివరించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆర్థోపెడిక్ సమస్యలకు ఆపరేషన్లు చేయడం వల్ల సమస్య పూర్తిగా నయం కాదని, ఎంతోకొంత మిగిలి ఉంటుందని, దీనికి ప్రత్యామ్నాయంగా ముందుగానే రీజనరేటివ్ చికిత్సలు చేస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయని, అవయవాలకు వాటి పాతశక్తి పునరుద్ధరించగలమని చెప్పారు. స్టెమ్ సెల్స్, ప్లేట్‌లెట్లు, ప్రోలో థెరపీ ఇంజక్షన్ల ద్వారానే నయం చేస్తామన్నారు. ఇందులో బాడీ మెటీరియల్‌ను మాత్రమే వాడతామన్నారు. జాయింట్ గాయాలు, ఆర్థరైటిస్, క్రీడా గాయాలు, లిగమెంట్ టేర్లు వంటి సమస్యలన్నింటికీ ఈ చికిత్స పనికొస్తుందన్నారు. ఈ విధానంలో గాయాలు నయమై పాత జీవనశైలి యథాతథంగా వస్తోందన్నారు. రీజనరేటివ్ చికిత్సల గురించి అవగాహన ప్రజల్లో పెరిగితే మంచి ఫలితాలు సాధించగలమన్నారు.

## మదిదోచే ఆకృతి ఎలైట్ ఎగ్జిబిషన్


ఎగ్జిబిషన్‌లో ఆభరణాలు ప్రదర్శిస్తున్న దృశ్యం

బంజారాహిల్స్: బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణా హోటల్‌లో ఆకృతి ఎలైట్ ఎగ్జిబిషన్ శుక్రవారం ప్రారంభమైంది. ఎగ్జిబిషన్‌ను ఆకృతి ఎక్స్‌పో డైరెక్టర్ శశినాథ ప్రారంభించారు. ఎగ్జిబిషన్‌లోని వివిధ ఆభరణాలు, కళాకృతులు సందర్శకుల హృదయాలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. మూడు రోజులపాటు కొనసాగే ఆకృతి ఎలైట్ ఎగ్జిబిషన్ ఈ నెల 28వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## భారత్ బంద్‌ను విజయవంతం చేయండి

హిమాయత్‌నగర్: కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న నిర్వహించనున్న ×భారత్ బంద్×ను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ నేతలు కోరారు. ఈ మేరకు ప్రజలను చైతన్యం చేస్తూ హిమాయత్‌నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ నుంచి శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, వర్కింగ్ కమిటీ సభ్యుడు ప్రవీణ్ కుమార్, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, ఉప ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కిషన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో విద్యార్థి అదృశ్యం


జయేష్ కొనోడియా

బంజారాహిల్స్: అనుమానాస్పదస్థితిలో ఓ విద్యార్థి అదృశ్యమైన సంఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ రామునాయుడు తెలిపిన వివరాల ప్రకారం... కమలాపురికాలనీ ఫేజ్–2లో నివసించే జయేష్ కొనోడియా(17) ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో 12వ తరగతి చదువుతున్నాడు. ఈ నెల 17వ తేదీన ఇంటి నుంచి సమీపంలో ఉన్న చల్లా ఐ హాస్పటల్‌లో కంటి చికిత్సకు సంబంధించిన రిపోర్టులు తెచ్చుకుంటానని బయటకు వెళ్లాడు. రాత్రి గడిచినా తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు జయేష్ ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. ఇక్కడ సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలిస్తున్నారు. ఆచూకీ తెలిసినవారు ఫోన్: 040 2785 2445లో సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

## కారు ఢీకొని వ్యక్తికి గాయాలు

వెంగళరావునగర్: అతివేగంగా వచ్చిన కారు ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలైన సంఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు... ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేసే మల్కాజిగిరికి చెందిన వెంకటేష్ శుక్రవారం మధ్యాహ్నం ఆర్‌బీఐ క్వార్టర్స్ సమీపం గుండా తన ద్విచక్ర వాహనంపై వెళుతున్నాడు. ఇదే సమయంలో ఆర్‌బీఐ క్వార్టర్స్ నుంచి అమీర్‌పేటవైపు అతి వేగంగా వెళుతున్న కారు వెంకటేష్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ సంఘటనలో వెంకటేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి.


బిర్లామందిర్ వద్ద గణతంత్ర వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం


నందినగర్‌లో జెండా ఎగురవేస్తున్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్


శ్రీనగర్‌కాలనీలోని ఆశ్రయ్ ఆకృతిలో ఆప్టమ్ వైస్ ప్రెసిడెంట్ సాయికుమార్ చింతారెడ్డి


ఉదయ్‌నగర్‌లోని సెయింట్ జోసఫ్ స్కూల్ విద్యార్థులు ఆదివాసీ వేషధారణలతో గుస్సాడీ నృత్యం


తెలంగాణ ఫిలిం ఫెడరేషన్ కార్యాలయం ముందు అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి..

# ఘనం.. గణతంత్రం

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల పరిధిలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఫిలింనగర్, నందినగర్, మక్తా, హిమాయత్‌నగర్ తదితర ప్రాంతాల్లో జాతీయ జెండా ఎగురవేశారు. ఆప్టమ్ సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ వైస్ ప్రెసిడెంట్ సాయికుమార్ చింతారెడ్డి శ్రీనగర్‌లోని ఆశ్రయ్ ఆకృతి స్కూల్ ముందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఫిలింనగర్ సొసైటీ ముందు ఆదిశేషగిరిరావు, కాజా సూర్యనారాయణ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఇందిరానగర్‌లోని తెలంగాణ ఫిలిం ఫెడరేషన్ కార్యాలయం వద్ద అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఉదయ్‌నగర్ సెయింట్ జోసఫ్ స్కూల్ విద్యార్థులు ఆదివాసీల వేషధారణలో చేసిన కొమ్ము కోయ గుస్సాడీ నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

– బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ జోన్ బృందం


ఫిలింనగర్‌లోని బీఎస్ఆర్ బ్రిలియంట్ స్కూల్‌లో చిన్నారులు


బంజారాహిల్స్‌లోని ఉదయ్‌నగర్ సరస్వతీ స్కూల్ విద్యార్థుల ర్యాలీ


భారతమాత వేషధారణలో ఫిలింనగర్‌లోని బీఎస్ఆర్ బ్రిలియంట్ స్కూల్ విద్యార్థిని


బీసీ కమిషన్ కార్యాలయంలో...


ఇందిరానగర్‌లో జెండా ఎగురవేస్తున్న కాంగ్రెస్ నాయకురాలు విజయారెడ్డి


మేల్కొటే పార్క్ వద్ద ఎమ్మెల్యే దానం, కార్పొరేటర్ మహాలక్ష్మి...


సోమాజిగూడలో కార్పొరేటర్ వనం సంగీత యాదవ్


బోరబండలో జీహెచ్ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ బాబాఫసీయొద్దీన్


బీఎస్ మక్తాలో కార్పొరేటర్ విజయారెడ్డి


ప్రెస్‌క్లబ్ హైదరాబాద్‌లో వేణుగోపాల్ నాయుడు


సలీంబాబానగర్‌లో రహమత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి


హిమాయత్‌నగర్ వై జంక్షన్ వద్ద టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయారెడ్డి


కార్మికనగర్‌లోని ఎల్ఆర్ కిషోర్‌హై స్కూల్‌లో...


గాయత్రీహిల్స్ లిటిల్‌స్టార్ హైస్కూల్‌లో జెండా ఎగురవేస్తున్న ప్రిన్సిపాల్ అస్మత్ ఉన్నీసా


గణతంత్ర వేడుకల్లో ఐపీసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గూడూరి చెన్నారెడ్డి


వేడుకల్లో సాయిరాం స్కూల్ విద్యార్థులు


హిమాయత్‌నగర్‌లో టీపీసీసీ ఉపాధ్యక్షుడు వినోద్‌రెడ్డి


అంగన్‌వాడీ చిన్నారులతో ఎర్రగడ్డ కాంగ్రెస్ నేతలు రవిగౌడ్, మోసిన్


గోకుల్ థియేటర్ వద్ద మాజీ కార్పొరేటర్ కంజర్ల సదాశివయాదవ్


ఖైరతాబాద్‌లోని రాజ్‌దూత్ చౌరస్తాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఎన్‌సీసీ కేడెట్లతో ఎమ్మెల్యే దానం


లిబర్టీ వద్ద ఉన్న ఆప్ కార్యాలయంలో ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ సుధాకర్...


ఎల్లారెడ్డిగూడలోని దక్ష స్కూల్‌లో చిన్నారులు...


నారాయణగూడ పీఎస్‌లో ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్...


లిబర్టీ ప్లాజా వద్ద ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ శ్రీధర్


సైఫాబాద్ యూనివర్శిటీ ఆఫ్ సైన్స్‌లో...


సాగర్ సొసైటీలోని బచ్‌పన్ ప్లే స్కూల్ అండ్ అకడమిక్ హైట్స్‌లో...


షేక్‌పేటలో కాంగ్రెస్ నేతలు


హిమాయత్‌నగర్‌లో...